# కెనరాహెచ్ఎస్‌బిసిలైఫ్‌లో 'ఛాయిస్‌నెట్'

**హైదరాబాద్, సెప్టెంబరు 21:** కెనరా హెచ్ఎస్‌బి సిఓరియంటల్ బ్యాంక్ఆఫ్ కామర్స్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తాజాగా ఛాయిస్‌నెట్‌ను ప్రవేశపెట్టింది. దీనితో బ్యాంక్ అస్యూరెన్స్‌లో ఇ-ఇంటిగ్రేషన్ అందిస్తున్నట్లుగా సంస్త చెపుతోంది. బ్యాంకు సిబ్బంది తమ కస్టమర్లకు వివిధ పాలసీలగురించి వివరించేందుకు ఎండ్‌టు ఎండ్ సమాచారాన్ని ఛాయిస్‌నెట్ పోర్టల్ అందిస్తోంది. క ంపెనీ ఇప్పటికే ఈ మూడుబ్యాంకుల కస్టమర్లకు తన కస్టమర్ పోర్టల్‌లో ఆన్‌లైన్ సదుపాయాలు అంది స్తోంది. దరఖాస్తు ప్రాసెస్ సమయంలో, పాలసీ అమలుల్లోనికి వచ్చినతర్వాత బీమా పాలసీ వివరాలు పొందేందుకు ఈ బ్యాంకుల సిబ్బందికి చాయిస్‌నెట్ వీలు కల్పిస్తుంది. అప్లికేషన్‌ట్రాకింగ్ సదుపాయం కూడా ఉంది. పాలసీ సమాచారం సరైన సమయంలో పొందేవీలు కల్పించింది. కస్టమర్ మొదటి సంవత్సరం ప్రీమియం అకనాలెడ్ ంజమెంట్, ఇతరప్రీమియం రసీదులు పొందవచ్చు. కెనరా, ఓ బిసి బ్యాంకుల డైరెక్ట్ డెబిట్‌ను ఉప యోగించడం ద్వారా ప్రీమియం చెల్లింపు రెన్యు వల్‌కు ఇది వీలుకల్పిస్తుంది. సంస్థ సిఇఒ జాన్ హోల్డన్ మాట్లాడుతూ మూడుబ్యాంకుల శాఖల ద్వారా మాత్రమే బీమా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నందున నిర్వహణ వ్యయం తక్కువగా ఉంటుందని, దీనివల్ల పాలసీ దారులకు మరింత సహాకరించేందుకు వీలవుతుందన్నారు. చాయిస్ నెట్ ద్వారా తమ వ్యవస్థలను మొత్తం సమీ కృతం చేయడం వల్ల వినియోగదారులకు అద్భుత సేవలు



అందించగలమన్నారు. కెనరాబ్యాంక్, హెచ్ఎస్‌బిసి, ఒబిసిలకు దేశంలో 700కి పైగా శాఖలున్నాయని వీటిలో 60 మిలియన్ కస్టమర్లకు బీమా సేవలు అందుబాటులోనికి తెచ్చేందుకు చాయిస్‌నెట్ వీలు కల్పిస్తుందన్నారు. సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ చిరాగ్‌జైన్ మాట్లాడుతూ విశ్వసనీయత, సౌలభ్యంపైదృష్టిసారిస్తూ కంపెనీ విజయవంతంగా ఈ మూడు బ్యాంకుల బ్రాంచ్‌లను చాయిస్‌నెట్‌తో అనుసంధానం చేయగలిగామన్నారు. ఎనీవేర్ బ్యాంకింగ్ స్ఫూర్తితో ఎనీవేర్ యాక్సెస్‌ను అంది స్తున్నట్లు తెలిపారు. ఈమూడు బ్యాంకుల అన్ని శాఖల్లో కస్టమర్లు పాలసీలు కొనుగోలు చేసుకో వచ్చు.